ఉక్కు పరిరక్షణకు ప్రజా భాగస్వామ్యం అవసరం : పైడిరాజు

విశాలాంధ్ర-పెదగంట్యాడ: ఉక్కు పరిరక్షణకు ప్రజా భాగ స్వామ్యం అవసరం అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అన్నారు . వామపక్ష పార్టీల ప్రచార భేరి పాద యాత్ర లో బాగంగా శుక్రవారం పెదగంట్యాడ కూడలిలో సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు ప్రచార భేరి కార్యక్రమం ను ప్రారంభించారు. ఉక్కు రక్షణ, నిర్వాసితులకు ఉపాధి తో పాటు అనేక సమస్యలపై వామపక్ష పార్టీలు ఉద్యమిస్తున్నాయని అన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలంతా ముక్త కంఠంతో నిరసించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ ,కే.ఎం శ్రీనివాస్, యేలేటి శ్రీనివాస్, జి.ఆనంద్ , కోవిరి అప్పలరాజు, అప్పారీ విష్ణుమూర్తి, కణితి అప్పల రాజు, పల్లేటి పోలయ్య, పాల వెంకయ్య, వై.నందన్న, అప్పల రెడ్డి, డి. వెంకట రావు ,తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ

విశాలాంధ్ర -కోటవురట్ల: కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలుచేస్తూ ప్రజల సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలనకు నిరసిస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి కేకే బి చర్చ్ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సిపిఐ కార్యకర్తలు నాయకులు భారీ ప్రచారభేరి ర్యాలీ నిర్వహించారు. మండలంలో ఎన్నో ఏళ్ల నుండి ఎస్సీ ఎస్టీ బీసీలు పోడు భూములు సాగు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు పట్టాలి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. అధికారులు పోడు భూమి సాగుదారులందరికి పట్టాలివ్వాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రాముడు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. గురుబాబు, డిసిహెచ్ క్రాంతి, ఏఐటీయుసి జిల్లా నాయకులు ఎల్వి రమణ, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు, మండల సిపిఐ కార్యదర్శి సింగంపల్లి నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు కాళ్ళ రాంబాబు, లాలం వేణుబాబు, టీ.జగ్గంపేట, కె.వెంకటాపురం గ్రామాలకు చెందిన సిపిఐ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేరుకుపోయిన సమస్యలు

సీపిఐ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

చింతపల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నియంతృత్వ పోకడలతో మన్య ప్రాంతంలో సమస్యలు పేరుకుపోయాయని సీపీఐ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. ఈనెల 14న ఇటు సీలేరు అటు మంప గ్రామాల నుంచి రెండు బృందాలుగా ప్రారంభమైన పాదయాత్ర 20వ తేదీ నాటికి మండలంలోని గొందిపాకల పంచాయతీ సమగిరి చేరిన క్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం మళ్లీ ప్రారంభమైన పాదయాత్ర గురువారం రాత్రికి భీమనపల్లి చేరుకుంది. శుక్రవారం ఉదయం అక్కడినుంచి ప్రారంభమైన పాదయాత్ర వివిధ గ్రామాలమీదుగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ జిమాడుగుల మండలంలో అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ఆ మండలంలోని కిల్తారి గ్రామంలో ప్రజలు పాదయాత్ర బృందానికి సమస్యలు చెప్పుకున్నారు. పండించిన పసుపు ఉత్పత్తులకు ఈ ప్రభుత్వంలో గిట్టుబాటు ధర గగనమైందని తాగునీటి కల్పన కలగా మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కార్యదర్శి సత్యనారాయణ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కిల్తారి గ్రామస్తులు పాల్గొన్నారు

స్టీల్‌ప్లాంట్ ను కాపాడుకుందాం

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: సీపీఐ ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా స్టీల్‌ప్లాంట్ ను కాపాడుకుందాం-మోడీ, జగన్ ప్రభుత్వాలకు బుద్ధిచెప్పుద్దాం అంటూ సీపీఐ అనకాపల్లి మండలం మేజర్ పంచాయితీ కొత్తూరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ. మోడీ, జగన్ ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టే పనిలో బిజీగా ఉన్నారు తప్ప ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా లేరని విమర్శించారు. మోడీ, జగన్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా పోరాడాలన్నారు. కొత్తూరు మేజర్ పంచాయతీ లో అక్రమ నిర్మాణాలు ,ప్రభుత్వ భూములు ఆక్రమణాలకు గురవుతుంటే ప్రభుత్వ అధికారులు నిద్రపోతున్నారని ఆరోపించారు. అధికారులు మొద్దు నిద్ర విడిచి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని దొరబాబు హెచ్చరించారు.కొత్తూరు మేజర్ పంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే డ్రైనేజీలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ రూరల్ కార్యదర్శి చెల్లూరు నాగరాజు, వియ్యపు రాజు, దొక్కరి మోహన్ నరాలశెట్టి సత్యనారాయణ ,విత్తనాల పోతురాజు, ఒమ్మి సతీష, భరిన్ని కాన సాయి, కొల్లి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలతో సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్న కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలందరూ కలిసి రావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. వామపక్షాలు చేపట్టిన ప్రచారభేరి కార్యక్రమం పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని ద్రోణంరాజు నగర్, గణేష్ నగర్, కాలేజ్ ప్రాంతాలలో ఉత్సాహంగా సాగింది. సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి మోడీ, అమిత్ షా సాగిస్తున్న అరాచక పాలనను వివరించారు. కరపత్రాలు పంపిణీ చేసి, గోడ పత్రికలు ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వై.రాంబాబు, నాయుకులు నారాయణరావు, అసిరినాయుడు, మల్లేష్, రమణ, సిపిఎం నాయుకులు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పన్నులతో భారాలు

విశాఖ : సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్, సుందరయ్య నగర్, టిఐసి పాయింట్ ప్రాంతాల్లో నరేంద్ర మోడీ హటావో, దేశ్ కీ బచావో అని కరపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ రహమాన్, సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తరువాత హామీలకు భిన్నంగా ఉన్న ఉద్యోగాలను ఊడదీసే విధంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను కారు చౌకగా అదానీ, అంబానీలకు కట్టబెడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజల నడ్డి విరిగే విధంగా చెత్త సేకరణ పన్ను, ఆస్తి మూలధన విలువపై పన్ను విధించిందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ నుంచి కె.దేవుడమ్మ, కె.రమణ, పి. శ్రీనివాస్, సిపిఎం నుంచి నరేంద్ర కుమార్, రంగమ్మ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది: కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఈనెల 26న సీపీఐ, సీపీఎం నిర్వహిస్తున్న భహిరంగ కు ప్రజలు, కార్మికులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని ఆ పార్టీ ల మధురవాడ జోన్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న ప్రచారభేరి యాత్రను జీవి ఎంసి 5వ వార్డులో పరదేశిపాలెం గ్రామం, ఈడబ్ల్యుసి కాలని లో నిర్వహించారు. యాత్రలో గోడ పత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ నాయకులు డి అప్పలరాజు, వి సత్యనారాయణ, దుంప అప్పలరెడ్డి, బి భారతి,విసన్నిపాత్రుడు, డి కోండమ్మ పాల్గొన్నారు.

అనంతగిరి: మండలం ఎగువ శోభ పంచాయతీ కొత్తవలస ప్రజలతో చిలకలగెడ్డ, కాశీ పట్నం పంచాయితీల గ్రామా ల్లో సిపిఎం ప్రచార భేరి జరిగింది. ఈ నెల 25న అరకులోయ జరిగే బహిరంగ సభకు ప్రజానీకం అందరూ తరలిరావాలని నాయకులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు సామాన్య ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరల భారాలు, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులు పెంచి 200 పనిదినాలు కల్పించాలని జి.ఒ.నెంబర్-3 నూటికి నూరు శాతం ఉద్యోగాలు ఇచ్చే జి ఓ ను చట్టబద్ధత కల్పించాలని, ఏజెన్సీగిరిజన ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టులు రద్దు చేయాలని తదితర డిమాండ్లతో బహిరంగ సభకు ప్రజలంతా హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కిముదు.శ్రీను, మజ్జి.సంచిడి ఉపాధి హామీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంత పరిధి శ్రీహరిపురం ,నక్కవానీపాలెం, చెక్పోస్ట్ ఏరియా హిమాచల్ నగర్ ఏరియాలో ప్రచార బేరి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టి ప్రచారయాత్ర నిర్వహించారు నాయకులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే కొనసా గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి పెంచిన ఇంటి పన్నులు, చెత్త పన్నులు రద్దుచేయాలని సీపీఐ నాయ కులు కాంద్రేగుల సత్య ఆంజనేయ గుడాల రాంబాబు సీనియర్ కామ్రేడ్ నూనెల సూరిబాబుగండ అప్పారావు ఎన్ వి త్రినాథ్ బి గోపి తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల దాడి : భక్తులకు గాయాలు

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలోని ఉపమాక క్షేత్రంలో స్వామివారి కొండపై శుక్రవారం ఉదయం భక్తులపై తేనెటీగలు దాడి చేయడంతో 10 మంది భక్తులు గాయపడ్డారు. కొండపై వున్న ఆలయ ప్రాంగణంలో అర్చకులు హోమం చేస్తుండగా, హోమం పొగకు సమీపంలో వున్న తేనెపట్టులు చెదిరిపోయాయి. దీంతో తేనెటీగలు స్వైరవిహారం చేసి అక్కడున్న భక్తులపై దాడి చేశాయి. ఇందులో నక్కపల్లికి చెందిన రేజేటి సింగరాచార్యులు, ఎలమంచిలికి చెందిన శ్రీరంగం శ్రీనివాస్, ఉపమాకకు చెందిన గొట్టుముక్కల భరద్వాజ్ తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు కె.మంగామణి, శాయమ్మ, బాల సుబ్రహ్మణ్యం, శ్రీవత్స సహా మరో నలుగురి భక్తులపై తేనెటీగలు దాడి చేయడంతో వీరు కూడా స్వల్పంగా గాయపడ్డారు. గుంపులు, గుంపులుగా తేనెటీగలు వెంబడించడంతో కొండపై వున్న భక్తులు ప్రాణభయంతో కిందకు పరుగులు పెట్టారు. ఇదే సమయంలో అర్చకులు కొండపై వున్న ఆలయంలోకి వెళ్లిపోవడంతో వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. బాధిత కుటుంబసభ్యులు వీరందరినీ నక్క పల్లి 50 పడకల ఆస్పత్రికి తరలించగా వైద్యాధికారులు చికిత్స అందించారు. వీరి పరిస్థితి నిలకడగానే వుందని, ఆందోళన చెంద నవసరం లేదని వైద్యులు చెప్పారు.

రూ.22 లక్షల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 91వ వార్డు వార్డు వన్ గోపాల పట్నం ఎలిమెంటరీ స్కూల్ ప్రశాంతినగర్‌లో వంటశాల ఆర్చ్ గేటు ఫ్లోరింగ్ మేజర్ అండ్ మైనర్ రిపేర్లు అభివృద్ధి పనులకు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు రూ.22 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. అనంతరం 91వ వార్డుకి ఝాన్సీ, 92వ వార్డుకి సభల కుమారి లను సీవోలుగా నియమితులైన సందర్భంగా ఆర్పీలకు కార్యకర్తలకు పరిచయం చేసి ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సమన్వయంతో ప్రజలకు చేరవేయాలని ఈ సంద ర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్లారావు తోటి ఉపాధ్యాయులు ఆర్.వి.వీరభద్రరావు, సుబ్బలక్ష్మి, శారద, 91వ అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, 478 సచివాలయం ఇంజనీరింగ్ సెక్రెటరీ గాయత్రి, బలిరెడ్డి శ్రీను, అభిరామ్, మనోహర్, సురేష్, జగదీష్, వెంకట్రావు అంగన్వాడి టీచర్ మాధవి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో బోర్డు ఏర్పాటు

విశాలాంధ్ర-ఆనందపురం: అనందపురం మండలం గంభీరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 177 ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారు ఈ విషయం తెలుసుకున్న ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మాధవి, మండల తాసిల్దార్ లోకవరపు రామారావు విఆర్‌ఓ దేవరాజ్ తో కలిసి అక్రమ స్థానాన్ని పరిశీలించారు పరిశీలించిన మీదట తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా ఆక్రమించి నట్లయితే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని, ఎంత మేరా అతిక్ర మించారో సదరు భూమిపై పూర్తి విచారణ చేపడతామని,ఈ విధంగా తెలియజేసి ఆ స్థలంలో బోర్డు ఏర్పాటు చేశారు.

వేసవి సెలవులకు ఊరు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర -పాయకరావుపేట రూరల్ : వేసవి సెలవులు దృష్ట్యా చోరీలు నివారిం చేందుకు ఊర్లు వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాయక రావుపేట సి.ఐ. అప్పలరాజు తెలిపారు. ఈ మేరకు ఆటో లొ మైకు అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలకు పలు సూచనలు అందించి అప్రమత్తం చేశారు. ఊర్లకు వెళ్లేవారు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ కు సమాచారం అందవలసిందిగా కోరారు. బంగారానికి మెరుగు పెడతామని ఎవరైనా ఇళ్ల వద్దకు వస్తే నమ్మి మోసపోవద్దని తెలిపారు. వేసవి నేపథ్యంలో ఆరుబయట నిద్రిస్తే ఇళ్లల్లోకి దొంగలు చొరబడి దోచుకునే అవకాశం ఉందని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.ఐ రమేష్, ఏ.ఎస్.ఐ గోవిందరావు పాల్గొన్నారు.

26న జరిగే బహిరంగ సభకు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీటంసీ 97వ వార్డు, సుజాత నగర్, భగత్ సింగ్ భవన్ జోన్-8 కార్యాలయం వద్ద 26 న జరిగే బహిరంగ సభకు సంభందించిన పోస్టర్ ను ఏఐటియుసీ నాయుకులు శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ నాయకులు వై.రాంబాబు, ఆర్.శ్రీనివాస్ లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతరేక విధానాలపై మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని. తక్షణమే నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు. సిపిఐ, సిపిఎం అధ్వర్యంలో కూర్మన్నపాలెం జంక్షన్ లో ఈ నెల 26 న జరుగు బహిరంగ సభకు కార్మికులు, విద్యార్థులు,యువకులు, విద్యావంతులు, ఉద్యోగ,ఉపాధ్యాయులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ నాయకురాలు ఆర్.అనిత, సీత, ఈశ్వరమ్మ, శైలు పాల్గొన్నారు.

జి 20 పనుల అక్రమాలపై విచారణ జరిపించాలి : సీపీఐ

విశాలాంధ్ర-విశాఖ : జి 20 సన్నాహక సదస్సు పనుల్లో జరిగిన అక్రమాలపై విచారణ నిర్వహించాలని సిపిఐ ఉత్తర నియోజకవర్గం కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్, ఉత్తర నియోజక వర్గం సహాయ కార్యదర్శి నెయ్యల నాగభూషణ రావు డిమాండ్ చేశారు. సిపిఐ కంచరపాలెం శాఖ ఆధ్వర్యంలో కంచరపాలెం మెట్టు వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సదస్సు పేరుతో 160 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టామని జీవీఎంసీ కమిషనర్, మేయర్ సంయుక్తంగా విలేకరుల సమావేశంలో చెప్పారని అన్నారు. దీనిలో 100 కోట్ల రూపాయల వరకు అవినీతి జరిగిందని చెప్పారు. ఈ అంశంపై నగర ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. గ్రేటర్ విశాఖలో 20 లక్షల ప్రజలు ఆస్తి పన్ను, చెత్త పనులు, కొళాయి పన్ను, వృత్తిపన్ను రూపంలో సమకూరుస్తున్న నిధులను దుర్వినియోగం చేయడం, అవినీతికి పాల్పడడం దుర్మార్గమని అన్నారు. జీ 20 సదస్సును కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్వహించాలని అన్నారు. అలా కాకుండా జీవీఎంసీ నిధులతో సదస్సు నిర్వహించి నగర ప్రజల డబ్బులను దుర్వినియోగం చేసారని అన్నారు. దీనిపై వెంటనే సమగ్ర విచారణ జరిపించి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. న్యాయ విచారణ జరిపించి, దోషులను శిక్షించే వరకూ నగర ప్రజలపక్షాన సీపీఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ కంచరపాలెం శాఖ కార్యదర్శి వి. నల్లయ్య, ఏ.ఆదినారాయణ, సత్యవతి, శివ, నూకాలమ్మ, ధనలక్ష్మి, హరిత తదితరులు పాల్గొన్నారు.

పిఎంఇజిపి పథకం సద్వినియోగం చేసుకోండి : జెసి, పిఒ

విశాలాంధ్ర-పాడేరు: ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ కార్యక్రమం పథకం కింద అర్హులైన వారంతా లబ్ధిపొందాలని సంయుక్త కలెక్టర్ జె శివ శ్రీనివాసు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సూచించారు. శుక్రవారం ఐటీడీఏ ఆవరణలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జెసి, పిఒ, శిక్షణ కలెక్టర్ బొలెరో రవాణా వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి, పిఒ మాట్లాడుతూ ఈ పథకం కింద 35 శాతం సబ్సిడీ ఉంటుందని, మిగిలిన 65 శాతం రుణం పొంది వాయిదాలలో చెల్లించవచ్చని వివరించారు. అదే విధంగా ఖాళీ సమయంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన్ ధన్ మార్టులకు కూడా సరుకులు రవాణా ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. పిఎంఇజిపి కింద లబ్ది పొందిన నగేష్ అనే లబ్ధిదారు మాట్లాడుతూ ప్రభుత్వం 35 శాతం సబ్సిడీతో వాహనాలు అందించడం వల్ల అనేకమంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డిఆర్‌ఓ పి. అంబేద్కర్, డిఆర్డిఎ పిడి మురళి, పరిశ్రమల శాఖ ఎడి ఎం. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎండపల్లి వలసలో జగనన్న మా భవిష్యత్..

విశాలాంధ్ర-అరకులోయ: మండలంలోని పద్మాపురం పంచాయతీ పరిధిలోని ఎండపల్లి వలస గ్రామంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు పద్మాపురం పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత,వైసీపీ నాయకులు షేక్ యాసిన్ ఆధ్వర్యంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల నూతనంగా నియమితుడైన వైసీపీ గృహ సారథులు, కన్వీనర్లు,గ్రామ వాలంటీర్లు, వైసీపీ నాయకులతో కలసి వారు ఎండపల్లి వలస గ్రామంలో గడపగడపకు వెళ్లి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని వారి ఆసక్తితోనే గడపగడపకు జగనన్న మా భవిష్యత్తు స్టిక్కర్లు వారి కుటుంబాలకు మొబైల్ ఫోన్లతో వారి ద్వారానే 8296082960 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇస్తూ ప్రజల మద్దతులను స్వీకరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు పెట్టేలి శుక్ర, నూతన గృహసారథులు అన్నపూర్ణ,షేక్ బషీర్,గ్రామ వార్డు సభ్యులు శీలం కొండలరావు,గ్రామ వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



విశాలాంధ్ర-తగరపువలస : సంగివలసలో గల ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 2017-18 బ్యాచ్ వైద్య విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ప్రిన్సిపాల్ డా. రాధామాదబ్ త్రిపాఠి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం మొదలైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. వైఎస్సార్ యూనివర్సిటీ వీసీ డా. కోరుకొండ బాబ్జి, ప్రత్యేక అతిథిగా రిటైర్డ్ ఐపీఎస్ ఏఎన్ఈఎస్ మేనేజ్‌మెంట్ ప్రతినిధిగా ఎన్.ఆర్.కె. రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా. బాబ్జి మాట్లాడుతూ ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ వాతావరణం చాలా ఆహ్లాదకరంగా వుందని, వైద్య విద్యకు కాలవలసిన అన్ని సౌకర్యాలు ఎంతో బాగున్నాయన్నారు. వైద్యాన్ని వృత్తిగా కాక సేవాభావంతో నిర్వర్తించాలన్నారు. పట్టా అందుకున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక అతిథి ఎన్.ఆర్.కె. రెడ్డి మాట్లాడుతూ ప్రతి డాక్టరు మానవత్వంతో వైద్యం చేయాలన్నారు. కార్యక్రమం ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. శివప్రసాద్ అధ్యక్షతన ఆద్యంతం ఆసక్తిగా కొనసాగింది. ప్రతి విద్యార్థి ముఖ్య అతిథుల చేతులమీదుగా పట్టాను పొంది, మెరిట్ సర్టిఫికెట్లు అందుకున్నారు. ముఖ్యంగా ఈ బ్యాచ్‌కి సంబంధించి 'బెస్ట్ ఔట్ గోయింగ్' డాక్టరుగా డా. కె. అనన్యకు 6 ఉత్తమ పతకాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఈఎస్ సీఈఓ కె.నిరంజన్‌కుమార్, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీధర్‌రెడ్డి, అనిల్ నీరుకొండ హాస్పిటల్ మెడికల్ సూపరింటిండెంట్ ఎ. కృష్ణమూర్తి శాస్త్రి, డిప్యూటీ మెడికల్ సూపరింటిండెంట్ బి.వి.ఎస్. రత్నకుమారి, అనిట్స్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ కె. శ్రీరామకృష్ణ నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ సీబా ఫ్రాన్సిస్ హెచ్ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

మామిడి దిగుబడులపై శాస్త్రవేత్తల సూచనలు

విశాలాంధ్ర-కే కోటపాడు : మామిడి దిగుబడిపై కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కలిగించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పర్యటనలో మెరక ప్రాంత మామిడి రైతులు మామిడి దిగుబడిపై ఆందోళన వెలిబుచ్చారు. ఆ మేరకు రైతులకు అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రాజకుమార్ డాక్టర్ సత్తిబాబులు పాతవలస సూది వలస గొట్లం మర్రివలస గ్రామాల్లో మామిడి తోటలను పరిశీలించారు. అనంతరం పాత వలసలో రైతుల సమావేశం లో మాట్లాడారు. ముందుగా తోటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మామిడి పిందెదశలో ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్లు తొడగాలన్నారు. పండ్లకు ఎటువంటి క్రిమి కీటకాలు నాశనం చేయకుండా రక్షణ కలిగిస్తుందని అన్నారు. ఎటువంటి పురుగు మందులు వాడనవసరం లేదని అన్నారు. కాయ సైజు పెరిగి మంచి రంగు పెంచుతుందని, తద్వారా మార్కెట్లో ఈ రకం పండ్లకు మంచి గిరాకీ ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఫ్రూట్ కవర్లకు సబ్సిడీ ఇస్తుందని ప్రతి మామిడి రైతు వీటిని వినియోగించుకోవలసిందిగా వారు కోరారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు ఎస్ వి గణేష్ , కిరణ్మయి, పాతవలస సర్పంచ్ జామి శ్రవణ్ పలువురు రైతులు పాల్గొన్నారు.

పాఠశాలల విద్యార్థులకు ధరిత్రి దినోత్సవ పోటీలు

విశాలాంధ్ర-మధురవాడ: ఈ నెల 22న ప్రపంచ ధరిత్రి దినోత్సవం (వరల్డ్ ఎర్త్ డే) ని పురస్కరించుకొని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నగరంలోని పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించినట్లు పోటీల కార్యదర్శి డాక్టర్ కె.సురేష్ కుమార్ తెలిపారు. వివిధ పాఠశాలల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు డ్రాయింగ్, ఎస్సేరైటింగ్, డిబేట్స్ పోటీలలో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. పోటీలలో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణశాస్త్ర విభాగంలో జరిగిన కార్యక్రమంలో సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఇందులో గీతం వివిధ విభాగాధిపతులు, ఫ్యాకల్టీ సభ్యులు, శ్రీసత్యసాయి విద్యాలయం, సెయింట్ జేమ్స్ పాఠశాల, ప్రెసిడెన్సియల్ పాఠశాల మరియు పొల్లాక్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎర్రవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-యలమంచిలి రూరల్: మున్సిపాలిటీకి చెందిన ఎర్రవరం గ్రామంలో శుక్రవారం నియోజక వర్గ ఎమ్మెల్యే యూ.వి.రమణ మూర్తి రాజు(కన్నబాబు) ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పిట్టా సత్తిబాబు దగ్గరుండి ప్రతీ ఇంటికి తీసుకు వెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలు తెలుసు కుంటూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పడి నుంచి ఇప్పటివరకు వారి కుటుంబాలకు ఏయే సంక్షేమ పథకాలు అందాయి. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాల రూపంలో ఎంత నగదు తమ ఖాతాలలో జమ అయినది వివరించారు. గ్రామంలో పలువురు మహిళలు రోడ్లు,డ్రైనేజీలు నిర్మించాలని ఆయనను విజ్ఞప్తి చేసారు. అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తన సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్ లను అందజేశారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, తహశీల్దార్ ఎస్. రాణి అమ్మాజీ, మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి,ఎంపిపి బోదెపు గోవింద్,వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా,కౌన్సిలర్లు మరినీశ్వర్రావు,వెంకట్, సంతోష్, వైసీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కె.త్రినాద్,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,నాయకులు సేనాపతి రాము,పిల్లా త్రినాధ్(డాక్టర్),లక్ష్మణ్, మర్రి రాజు, రాంబిల్లి,మునగపాక, అచ్యుతాపురం గ్రామాల వైసీపీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏయూ లీగల్ కన్సల్టెంట్ గా సతీష్

విశాలాంధ్ర-విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వ విద్యాలయం లీగల్ కన్స ల్టెంట్ గా ప్రముఖ న్యాయవాది సత్యవరపు సతీష్ నియమితుల య్యారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ఆయన ఏయు ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాదరెడ్డి నుంచి అందుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అవసరమైన ఎఫిడవిట్లు తయారీకి, ఎంక్వైరీ ఆఫీసర్ గా, లీగల్ కన్సల్టెంట్‌గా వర్సిటీ కోరిన సందర్భంలో న్యాయపరమైన సూచనలు సలహాలను సతీష్ అందిస్తారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నిపుణులైన న్యాయవాదులను ఎంపానెల్మెంట్ చేయడం జరుగుతుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంపానల్మేంట్ జాబితాలో లీగల్ కన్సల్టెంట్ గా సత్య వరపు సతీష్ ను చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ ను పలువురు న్యాయవాదులు అభినందించారు.

జూట్ మిల్ కార్మికులకు బకాయిలు తక్షణమే చెల్లించాలి

యాజమాన్యం గైర్హాజరుపై మండిపడ్డ కార్మిక సంఘాలు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : చిట్టివలస జూట్ మిల్లు కార్మికులు యాజమాన్యం మధ్య కార్మికులు రావలసిన బకాయిలకి సంబంధించి అక్కయ్యపాలెం లో గల జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన చర్చలు కు యాజమాని బజోరియా గైరైజర్ అయ్యారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ రామారావు, పీఏఫ్ అధికారి పీవీ లక్ష్మితో కార్మిక సంఘాల నాయకులు నాలుగు గంటలపాటు చర్చలు జరిపారు. కార్మికుల బకాయిల విషయంలో యాజమాన్యం అధికారులు తప్పుదారి పట్టిస్తుందని ఆరోపించారు. ఈ సమావేశానికి యాజమాన్యం హాజరుకాని అందువల్ల 27కి సమావేశాన్ని వాయిదా వేశారు. అధికారులు 27న జరిగే సమావేశానికి యాజమాన్యం రప్పించాల్సిన బాధ్యత ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ప్రభుత్వ అధికారులపై ఉందని అందుకు తకు చర్యలు చేపట్టాలని కోరారు. చిట్టివలస జూట్ మిల్లు యాజమాన్యం కంపెనీ లాకౌట్ సందర్భంగా కార్మిక సంఘాలతో చేసుకొని ఒప్పందం అమలులో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనం వల్లే నే యాజమాన్యం కార్మిక ఒప్పందం అమలు చేయకుండా కార్మికులను ఇబ్బందులు గురిచేస్తుందని చిట్టివలస లేబర్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు పడాల రమణ ఆరోపించారు. చర్చల్లో కార్మిక సంఘాల నాయ కులు అల్లు బాబురావు, కొండపు ఈశ్వరరావు, చిల్ల వెంకటరమణ, జీ వెంకటరెడ్డి, దల్లి అప్పల రెడ్డి, ఎం ఆదినారాయణ, నరవ రామారావు, మద్దాల దేవుళ్ళు పాల్గొన్నారు.

చందనోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దర్శన ఏర్పాట్లు

కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: ఈ నెల 23వ తేదిన జరగబోవు చందనోత్సవాల్లో సామాన్య భక్తులకు ఎటువంటి లోటుపాట్లు జరగకుండా దర్శన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. శుక్రవారం సింహచల కొండపై ఆనందనిలయంలో చందనోత్సవ ఏర్పాట్లపై విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చందనోత్సవం సందర్భంగా ఈ నెల 23వ తేది తెల్లవారుజామున 3 గంటల నుంచి 3.30 మధ్య ఆలయ ధర్మకర్త, వారి కుటుంబ సభ్యులతో పాటు దేవాదాయశాఖ మంత్రివర్యులు స్వామివారిని దర్శించుకుంటారని అదే సమయంలో స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం 3.30 నుండి 4.30 గంటల మధ్య వివిఐపి దర్శనాలు, దేవస్థాన ట్రస్టు సభ్యులు స్వామి వారిని దర్శించుకుంటారన్నారు. రూ 300/-లు, రూ 1000/-మరియు రూ1500/- టిక్కెట్లలో దర్శన టైమింగ్స్ ను ముద్రించడం జరుగుతుందన్నారు. అదే విధంగా వివిఐపి లు స్లాట్ 1 ఉదయం 5.00 గంటల నుండి 7.00 గంటల మధ్య , స్లాట్ 2 ఉదయం 8.00 గంటల నుండి 10.00 మధ్య దర్శన ఏర్పాట్లు జరుగుతుందన్నారు. మీడియాను ఉదయం 5.00 నుంచి 7.00 గంటల మధ్య దర్శనం ఏర్పాటు జరుగుతుందన్నారు. నడకమార్గంలో కూడా మెడికల్ క్యాంపు ఏర్పాటు జరిగిందన్నారు. ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్తు ఉండేలా అవసరమైన చర్యలు విద్యుత్తు శాఖ చేపట్టిందని కలెక్టర్ అన్నారు. పోలీసు కమిషనర్ డాక్టర్ సి.ఎం. త్రివిక్రమ్ వర్మ మాట్లాడుతూ భక్తులు అధికంగా ఉండే రద్దీప్రాంతాలను ముందుగా గుర్తించడం జరిగిందని, అటువంటి చోట్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోభస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొండ దిగువన వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. కొండపైన కామన్ కామాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.

ఇన్ ది కోర్ట్ ఆఫ్ ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్స్యూమర్ డిస్ప్యూటీస్ రిడ్రెస్సల్ కమిషన్, విజయవాడ
ఎఫ్.ఎ.నో. 310 ఆఫ్ 2022

బిట్వీన్ :
మహీంద్రా టూ వీలర్స్ డివిజన్,
డి-1 బ్లాక్ నెం.18/2 ఎం.ఐ.డి.సి. చించువాడ, పూణే - 411019 ... అప్పిలెంట్

మరియు

1 శ్రీమతి ఆడారికట్ల రామణమ్మ, భర్త. సూర్యనారాయణ, ఇంటి నెం.43-18-31, నాతయ్యపాలెం, బి.హెచ్.పి.వి. (పోస్ట్) విశాఖపట్నం - 530012
2 రామకార్తిక్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంటి నెం.43-18-30, గ్రౌండ్ ఫ్లోర్-4, వైశాఖి ప్రైడ్ అపార్ట్మెంట్స్, దొండపర్తి, విశాఖపట్నం - 530016
3 అశ్విని మోటార్స్, ఇంటి నెం. 8-1-50, జాతీయ రహదారి 5, పంతులుగారు మేడ, ఓల్డ్ గాజువాక, విశాఖపట్నం - 530026. .... రెస్పాండెంట్స్

రాష్ట్ర కమిషన్ వారి ఉత్తర్వుల మేరకు పైన చూపిన రెండొవ మరియు మూడోవ ప్రతివాదులకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు పంపడం జరుగుతున్నది. ఇంతకముందు కమిషన్ వారు పంపిన నోటీసు మీరు తిరస్కరించారు. మరియు అప్పెల్లంటే పంపిన నోటీసు కూడా తిరస్కరించారు. అప్పెల్లంటే వారు క్రింది కోర్ట్ వారి ఆర్డర్ ను అప్పీల్ చేసియున్నారు సి.సి.నో.260 ఆఫ్ 2019 విశాఖపట్నం వినియోగదారుల కమిషన్ 2 ఆర్డర్ ను అప్పీల్ చేసియున్నారు. కావున రాష్ట్ర కమిషన్ వారు ప్రతివాదులకు నోటీసు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీచెయ్యమని ఆదేశించి వున్నారు. కావున మీరు స్వయముగా కానీ, లేక ప్లీడర్ గారి ద్వారా కానీ హాజరు కావలెను.
వాయిదా తేదీ : 09-05 - 2023
// కమిషన్ ఉత్తర్వుల మేరకు జారీచెయ్యబడినది //
కె. వెంకటేశ్వర ప్రసాద్, న్యాయవాది
డి.నెం. 41-20/1-53/2, గుంటూరు వారి వీధి, కృష్ణ లంక, విజయవాడ. సెల్: 9440696216

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

సమాజానికి మంచి చేయడమే పౌర సేవ

ఔసివిల్ సర్వెంట్ నిబద్ధతతో దేశాభివృద్ధి

జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి



విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ప్రభుత్వ అధికారులు నిస్వార్థంగా నిబద్ధతతో మంచి ఆలోచనలతో విధులు నిర్వహిస్తున్నందునే అభివృద్ధి సాధ్యపడుతున్నదని జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. శుక్రవారం సివిల్ సర్వెంట్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ .జిల్లాలో ఉన్న సివిల్ సర్వెంట్స్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమాజానికి తోడ్పడే విధంగా అమలు చేయడంలో సివిల్ సర్వెంట్స్ ప్రతిభ ప్రతిఫలిస్తుందన్నారు. దేశ నిర్మాణం జాతి పురోగతికి బాటలు వేసేలా సమిష్టి కృషితో పనిచేసినప్పుడు ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, కరోనా సమయంలో సివిల్ సర్వెంట్స్ ప్రతిభ, సేవా భావం అందరికీ తెలిసిందన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ భాయ్ పటేల్ సివిల్ సర్వెంట్స్ గూర్చి మాట్లాడుతూ వారు "దేశానికి స్టీల్ ఫ్రేమ్" అని అభివర్ణించారని చెప్పారు. తరువాత అదే తేదీని సివిల్ సర్వెంట్స్ డే గా జరుపు కుంటున్నట్లు చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ మాట్లాడుతూ. ప్రభుత్వం చేసిన చట్టాలను సక్రమంగా అమలయ్యేలా సివిల్ సర్వెంట్స్ పర్యవేక్షిస్తారు అన్నారు. జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు ప్రణాళిక అధికారి రామారావు, డ్వామా పిడి ఇ.సందీప్ దేశంలో సివిల్ సర్వెంట్స్ ప్రస్థానం, విజయాలను గూర్చి తెలియజేశారు. అనంతరం జిల్లా అధికారులతో జెసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

మీ జీవితం విజయాలతో గడపాలి..

విశాలాంధ్ర -గోపాలపట్నం: పరీక్షలు బాధ్యతతో రాయాలి.. మీ జీవితం విజయాలతో గడపాలి. విద్యార్థులు తమ లో ఉన్న భయాన్ని వీడితే విజయం తమ అరచేతుల్లో ఉంటుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, సూపర్ స్కూల్ ఫౌండర్ సుధీర్ సంద్ర అన్నారు. బెహరా విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా. బెహరా చైతన్య అధ్వర్యంలో పరీక్షల నిమిత్తం విద్యార్థుల కొరకు కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణా తరగతికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ముఖ్యంగా పరీక్షల సమయంలొ విద్యార్థులు వత్తిడికి లోనై మానసికంగా ఆవేదనకు గురవుతారని దానికి ప్రధాన కారణం భయమని అన్నారు. తమలో ఉన్న భయాన్ని వీడితే విజయం తప్పక వరిస్తుందని సూచించారు. అలాగే నిరాశతో కాకుండా ఆశతో ప్రయత్నిస్తే తప్పక విజయం సాధించగలమని అన్నారు. పుట్టుకతో ఎవరూ విజయాలను సాధించలేరని ప్రయత్నం, పట్టుదల, కృషి, ప్రతీ విద్యార్థికి విద్యార్థి దశనుండి అలవాటు పడితే విజయాలు వాటంతట అవే మన వద్దకు వస్తాయని అన్నారు. మనలో ఉన్న భయాన్ని దరిదాపుల్లోకి రానివ్వకుండా మంచి ఆలోచనలతో ప్రణాళిక బద్దంగా చదివితేనే ఉత్తీర్ణతా శాతం పెంచుకొగలమని అన్నారు. అలాగే ముందుగా మనపై మనకు నమ్మకాన్ని ఏర్పరచుకోవాలని దీంతో మనలోని ఆత్మ విశ్వాసం పెరుగుతుందని ఆయన సూచించారు. తమ విద్యార్థుల భవిష్యత్ పట్ల కళాశాల ఎండీ చైతన్య చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ గర్వించదగ్గ విషయమని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు సుకన్య, లీలా ప్రసాద్, ఫ్యాకల్టీ, అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

జెమ్మాలజీ లో మనోజ్ కు గౌరవ డాక్టరేట్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: విశాఖకు చెందిన ప్రముఖ జెమ్మాలజిస్ట్ ఎస్.మనోజ్ కుమార్ కు ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ డాక్టరేట్ ప్రధానం చేసింది. సింగపూర్ - పెనాంగ్ రాయల్ కరిబియాన్ క్రూజ్ లో ఈ నెల 17 నుంచి నాలుగు రోజులు ప్రపంచ ఆస్ట్రోలాజికల్ సెనెట్-2023 జరిగింది. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన జెమ్మాలజిస్ట్ లు, జ్యోతిష్యులు ఈ సదస్సులో పాల్గొన్నారు. సదస్సులో జెమ్మాలజీలో పరిశోధన చేసిన మనోజ్ కుమార్ కు ఫెడరేషన్ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది.

అభ్యంతరాలపై క్షేత్రస్థాయిలో విచారణ

భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: రైతులు, ప్రజలు లిఖితపూర్వకంగా ఇచ్చిన అభ్యం తరాలను క్షేత్రస్థాయిలో విచారణ చేస్తామని భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.రమా మణి తెలిపారు. అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామములో శ్రీబాబు జగజీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ నిర్మాణము కొరకు భూసేకరణపై ఇటీవల ప్రకటించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ లో వచ్చిన తప్పులను సవరణ చేయుట కొరకు సంబంధిత రైతుల వద్ద నుండి అభ్యంతరములను స్వీకరించుటకు సంబంధిత రైతులతో గ్రామ సభను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. రమామణి (భూ.సే) వారి ఆద్వర్యములో శుక్రవారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గ్రామ సభల్లో వచ్చే అభ్యంతరాలపై క్షేత్రస్థాయిలో జరిగే విచారణకు రైతులు, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. సభలో రైతులు, రైతు సంఘాల నాయకులు గ్రామ రెవిన్యూ అధికారులు, తుమ్మపాల గ్రామ సర్పంచ్, తట్టా పెంటయ్యనాయుడు, గ్రామ-స్థాయి ప్రజా ప్రతినిధులు, స్పెషల్ డిప్యూటీ తహసిల్దార్, జెడి. లివింగ్ స్టన్, సీనియర్ సహాయకులు సిహెచ్. బాస్కరావు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దారకొండ కాలనీలో మంచినీటికి తహతహ

విశాలాంధ్ర-జీకేవీధి: జీకేవీధి మండలం దారకొండ కాలనీలో మంచినీటి కోసం తహతహలాడుతున్నారు. కాలనీలో పని చేసేది ఒక్కటే బోరు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కొళాయిల వేసి నెల రోజులు కావస్తున్నా నీరు మాత్రం అందించడం లేదని, అధికారులు స్పందించి దారకొండ కాలనీకి మంచి నీటిని విడుదల చేయాలని కాలనీ మహిళలు కోరుకుంటున్నారు.

25 మంది ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు

విశాలాంధ్ర-పద్మనాభం : శుక్రవారం మజ్జి వలస గ్రామ సచివాలయంలో సర్పంచ్‌గా తుపాకుల ఆదిలక్ష్మి నాయ కులు తుపాకుల అప్పలరాజు సమక్షంలో గ్రామంలో ఉన్నటువంటి ఫైలేరియా బోదకాలు చేతులు వాపు గల వాళ్లకు ప్రభుత్వ సహాయం సాకారంతో 25 మంది ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఒక టబ్ సోప్ టవల్ ఆయిల్, టాబ్లెట్స్ మొదలగు వాటిని ఒక కిట్టుగా ఏర్పాటు చేసి రోగులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది రోగులు ప్రతిరోజు టబ్లో కాళ్ల చేతులు శుభ్రం చేసుకుని ప్రతిరోజు ఆయిల్ రాసుకొని క్రమంతప్పకుండా మాత్రలు వాడినట్లయితే ఆరోగ్యం గా ఉంటారని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో ఎన్పి రమణ, ఆశా వర్కర్ ఆదిలక్ష్మి, బిఈడిటి-ఆర్ ఈ ఏసి హెచ్-టిఎన్‌టి సంస్థ నుండి గురునాథ్ రెడ్డి డిపిఎమ్ఓ పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి తన వంతు సహకారం

విశాలాంధ్ర-మాకవరపాలెం : శెట్టిపాలెం పంచాయతీలో ప్రజలకు విద్య, వైద్యానికి తన వంతు సహకారం నిత్యం ఉంటుందని శెట్టిపాలెం సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు అన్నారు. శెట్టిపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యా వలంటీర్ల నిర్వహణకు తన వంతు సహకారంగా రూ. లక్ష అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఇంత వరకూ దశల వారీ రూ.80వేలు, మిగిలిన రూ.20వేలు పాఠశాల అభివృద్ధి కమిటీకి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, తదితర్లు పాల్గొన్నారు.

మాతృశ్రీ బిల్డర్స్ఆధ్వర్యంలో చలివేంద్రం

విశాలాంధ్ర-కొమ్మాది: మాతృశ్రీ బిల్డర్స్ చారిటబుల్ ట్రస్ట్,శ్రీరామ బుద్ధ వెల్ఫర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. మధురవాడ బక్కన్నపాలెం 80అడుగుల రోడ్డులో మాతృశ్రీ బిల్డర్స్ ద్వారా నిర్మితమవుతున్న నూతన వెంచర్ ఆవరణలో... వేసవికాలంలో తీవ్ర ఉష్ణోగ్రత ఉండడంతో వడదెబ్బకు స్థానికప్రజలు, కార్మికులు ఇబ్బంది పడకుండా ఏర్పాటు చేసిన చలివేంద్రంను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాతృశ్రీ సంస్థల అధినేత పోతిన శివ మాట్లాడుతూ..గత 5సం॥లుగా మాతృశ్రీ బిల్డర్స్& చారిటబుల్ ట్రస్ట్,శ్రీరామబుద్ధ వెల్ఫర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, సామాజిక సేవతో సంతృప్తి కలుగుతుందని,కార్మికులకు పాదచారులకు, వాహనదారులకు వేసవి దాహార్తి తీర్చేందుకు మజ్జిగ, మంచినీరు,శీతలపానీయాలు అందిస్తామని తెలిపారు. యువకుత సమాజ శ్రేయస్సుకు తమవంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాతృశ్రీ బిల్డర్స్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

51 వ వార్డులో ప్రచార భేరి

విశాలాంధ్ర-విశాఖ : మోడీ హఠావో, దేశ్ కీ బచావో నినాదంతో దేశవ్యాప్తంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు నిర్వహిస్తున్న ప్రచారభేరీ కార్యక్రమం శుక్రవారం మాధవధార 51వ వార్డు ఉడా కాలనీ, కళింగనగర్ తదితర ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ మతోన్మాద ఫాసిస్టు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26వ తేదీన స్టీల్ ప్లాంట్ వద్ద పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఆ బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు తదితరులు హాజరై ప్రసంగిస్తారని అన్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఉత్తర నియోజకవర్గం సహాయ కార్యదర్శి నెయ్యల నాగభూషణరావు, శ్రీను, బుజ్జి కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం నూకాంబికా కళ్యాణ మండపంలో ఈనెల 23న నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి ప్రచారభేరి బహిరంగ సమావేశాన్ని కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడితూ కేంద్రంలో బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఏకమై గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేసి, చోడవరంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు జరిగిందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపడుతున్నను, కేంద్రంలో బిజెపి గాని రాష్ట్రంలో అధికార పార్టీలో ఉన్న వైసీపీ గాని నిమ్మకునీరెత్తనట్టుగా వ్యవహరిస్తున్నా రన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ అధినేత టి.డి.పి. అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సీట్ గురించి పాకలాడుతున్నారు తప్పితే స్టీల్‌ప్లాంట్ గురించి పోరాటం చేయట్లేదు అని తెలిపారు. ఇలాంటి భూర్జువా పార్టీలకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందనన్నారు. శుక్రవారం చోడవరంలోని బానయ్య కోనేరు, రైతు బజారు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గోవాడ కనకమలక్ష్మి, విస్సరపు నాగూర్, గుప్తా, కురువాడ శీను, దేవి, బండి సన్యాసమ్మ, మరియు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఎంఈఎస్ స్టాఫ్ & వర్కర్స్ యూనియన్ నూతనకార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-మల్కాపురం: బీఎంఈఎస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఐఎన్‌టియుసి) గాను గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ జి సంజీవరెడ్డి అధ్యక్షుడిగా మంత్రి రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగాఎన్నుఉన్నారు. ఈ కార్యవర్గం కాల పరిమితి రెండు సంవత్సరాలు. 18 మంది గల కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ జి సంజీవరెడ్డి(ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి అధ్యక్షులు) అధ్యక్షులుగా మంత్రి రాజశేఖర్ (జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు) కార్య నిర్వాహక అధ్యక్షుడిగా లంక బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శిగా షేక్‌బాజ్జి, 14మంది ఉపాధ్యక్షులుగా, సహాయ కార్యదర్శులుగా, కోశాధికారిగా మొదలవారు సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలు జరిగిన తర్వాత జరిగిన సమావేశంలో జిల్లా ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శులు భోగవిల్లి నాగభూషణం నీరుకొండ రామచంద్ర రావు, ఎంకే కొండబాబ పిటి రెడ్డి ఎస్ సత్తిబాబ వర్మరాజు ఎన్ఎండిసి శ్యామ్‌సుందర్ పాల్గొని ఐఎన్‌టియుసి అభివృద్ధికి, ఎంఈఎస్ కార్మికులకు జిల్లా జిల్లా ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టండి

స్పందనలో 110 ఫిర్యాదులు స్వకరణ

కోర్టు కేసులపై వ్యక్తిగత పర్యవేక్షణ : ఐటిడిఏ పీఓ

విశాలాంధ్ర-పాడేరు: సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు వినతులు వెల్లువెత్తాయి. ఐటిడిఏ పి.ఓ వి. అభిషేక్, జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, విద్యుత్ సౌకర్యాలు, చెక్‌డ్యాంల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలు మంజూరు, రోడ్డు సదుపాయాలు భూముల సమస్యలపై జిల్లా వ్యాప్తంగా 110 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఐటిడి ఏ పి ఓ అధికారుల నుద్దేశించి మాట్లాడుతూ స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు పరిష్కారానికి శాఖాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కోర్టు కేసులు, రిట్ పిటిషన్లను జిల్లా అధికారులు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని చెప్పారు. స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు పాడేరు మండలం గొండిలి పంచాయతీ లింగాపుట్టు గ్రామస్తులు పలాసి సింహచలం, ఎస్. సోమ రాజు చెక్‌డ్యాం నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. పెదబయలు మండలం గొన్నెల కోట గ్రామ పంచాయతీ చింత గరువు పాత కాలువపై కల్వర్టు నిర్మించాలని గ్రామస్తులు కె.నాగరాజు, కొర్రా బొంజు నాయుడు దరఖాస్తును అందజేసారు.పాడేరు మండలం ముల్లుమెట్ట గ్రామం ప్రభుత్వ పాఠశాలకు మరుగుదొడ్డి, ప్రహరీ గోడ నిర్మించాలని విద్యా కమిటి సభ్యులు పి. అమ్ములు, కె.రంభ తదితరులు వినతిపత్రం సమర్పించారు. పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ చాపగెడ్డ గ్రామం నుండి పనుగురాయి వరకు సిసి రోడ్డు నిర్మించాలని ఎంపిటిసి గడుతూరి నిర్మల వినతిపత్రం అందజేసారు. రాజ ఒమ్మంగి మండలం లాగరాయి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఉష్రశీని రాజ ఒమ్మంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యుటేషన్ పై నియమించారని డిప్యుటేషన్ రద్దు చేసి గరా పి.హెచ్.సిలో తిరిగి నియమించాలని లాగరాయి, కింద్ర,కిర్రాబు, లబ్బర్తి గ్రామస్తులు ఈరే రాజుబాబు, ఈకా శ్రీను వి. బాల కృష్ణ, వజ్రపు అప్పారు తదితరులు వినతిలో పేర్కొన్నారు. రంప చోడవం రెవెన్యూ డివిజన్ గంగవరం మండలం సూరంపాలెం పంచాయతీ దోనెలపల్లి లో అంగ న్వాడీ కేంద్రం ఏర్పాటుచేయాలని సర్పంచ్ బి.శివదొర, కె. దొంగబాబు తదితరులు వినతిపత్రం సమర్పించారు. పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయతీ గొచ్చురిలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కొర్రా రామన్న, మర్రి లక్ష్మయ్య, అదేవిధంగా దుంబ్రిగుడ మండలం కితలంగి పంచాయతీ పులుగుడలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుచేయాలని జి.రాంబాబు, కె. కొండ వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో డి ఆర్‌ఓ పి. అంబేద్కర్, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) వి. ఎస్. ప్రభాకర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివి ఆర్.ఎం రాజు, కె. వేణు గోపాల్, పి ఐ యు ఇఇ కె. లావణ్య కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ లీలా క్రిష్ణ, డివిజనల్ పంచాయతీ అధికారి పి ఎస్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, పి. హెచ్. ఓ, ఎస్, అశోక్, అధికారులు పాల్గొన్నారు.

చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ట్రక్కును దగ్ధం చేసిన మావోయిస్టులు

విశాలాంధ్ర-చింతూరు: చతిస్గడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ బిటర్ప మార్గంలో జిల్లా కేంద్రానికి కేవలం 12 కిలోమీటర్ల దూరంలో మావోయిస్టులు శుక్రవారం తెల్లవారుజామున ఒక ట్రక్కును దగ్ధం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపూర్ జిల్లా పరస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాపసి గ్రామం వద్ద మావోయిస్టులు రోడ్డుకు అడ్డంగా చెట్లను నరికి వేసి చోటే డోంగేరు గ్రామం నుండి ఇనుప ఖనిజం (ఐరన్ ఓర్) తరలిస్తున్న లారీని ఆపి డీజిల్ ట్యాంకు. ను గొడ్డళ్లు తో పగుల గొట్టి ట్రక్ పై చల్లి దగ్ధం చేశారు. ఈ ఘటన అనంతరం జిల్లా వ్యాప్తంగా భయానిక వాతావరణం నెలకొంది. జిల్లా పోలీసు ఉన్నతాధికారి సూపరిన్టెంట్ ఆఫ్ పోలీస్ సునీల్ శర్మ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఇదిలా ఉండగా సుకుమా జిల్లా కుంట పోలీస్ స్టేషన్ పరిధిలో బేలాపొచ్చా, నుల్క తోంగ్, గోంపాడు తదితర గ్రామాల అడవుల్లో కమాండర్ మంగుడు , ఉన్నత క్యాడర్ మావోయిస్టులు సంచరిస్తున్నారని సమాచారంతో జిల్లా పోలీసులు, సిఆర్పిఎఫ్ బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. కన్నాయిగూడెం గ్రామం దగ్గర రోడ్డు నిర్మాణం జరుగుతుండగా రోడ్డు నిర్మాణం అడ్డుకుంటున్న మావోయిస్టులను ఏరివేతకు ప్రభుత్వం పూనుకొంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం పోలీసులకు మధ్య కన్నయ్యగూడెం వద్ద పోలీసులకు మావోయిస్టులు ఎదుర య్యారు. పోలీసులను చూసిన మావోయి స్టులు కాల్పులు జరిపారు. పోలీసులు కూడా అంతే దీటుగా కాల్పులు జరపడం తో మావోయిస్టులు అడవుల్లోకి పరారయ్యారు. ఈ ఘటనలో సుమారు నాలుగు నుండి ఐదుగురు మావోయిస్టులకు తీవ్ర గాయాలు అయి ఉంటాయనీ ఎస్పీ సునీల్ శర్మ తెలిపారు. ఈ ఘటన అనంతరం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల ను అప్రమత్తం చేశారు. విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతూ, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.

కార్మికుల కు అండగా ఉంటాం

విశాలాంధ్ర-గాజువాక: కార్మికులకు అండగా ఐ ఎన్ టి యు సి నిలుస్తుందని ఆ యూనియన్ తెలుగు రాష్ట్రాల ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్ శ్రీరాములు అన్నారు.శుక్రవారం స్టీల్ ప్లాంట్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలుగు రాష్ట్రాల్లో కార్మిక వర్గం పలు ఇబ్బందులు పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్బందులు పరిష్కరించేందుకు యూనియన్ కృషి చేస్తుందని చెప్పారు. ప్లాంట్ పరిరక్షణకు పోరాటాలే శరణ్యమని హితవు పలికారు. ప్లాంటకు ప్రోత్సాహం అందించాల్సిన కేంద్ర ప్రభుత్వం పట్టించు కోకపోవడం శోచనీయం అన్నారు. సమావేశంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్ర రావు, నాయకులు కారు రమణ, బి ఎమ్ కె నాయక్, ఎస్ ఏ నాయుడు, గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు.

చేతితో తయారు చేసిన 500 పేపర్ సంచుల పంపిణీ

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు చురుకైన అడుగులు

విశాలాంధ్ర-తగరపువలస: ఎర్త్ డే 2023ని పురస్కరించుకుని విశాఖలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సుస్థిరతను పెంపొందించడానికి మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ల వినియోగాన్ని తగ్గించే దిశగా చురుకైన అడుగు వేశారు. విద్యార్థులు ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలకు మారాలని కోరుతూ పాఠశాల పరిసరాల్లోని దుకాణదా రులకు 500 చేతితో తయారు చేసిన పేపర్ కవర్‌లను విజయవంతంగా పంపిణీ చేశారు. పర్యావరణంపై సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ల హానికరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి మరియు మరింత స్థిరమైన పద్ధతులను అవలంబించేలా ప్రజలను ప్రోత్సహించడానికి ఈ చొరవ చేపట్టబడింది. పర్యావరణ స్పృహ మరియు సుస్థిరతను పెంపొందించడానికి వారి కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా విద్యార్థులచే పేపర్ కవర్లు తయారు చేయబడ్డాయి. విద్యార్థులు కవర్‌లను రూపొందించడంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు, అవి వస్తువులను తీసుకువెళ్లడానికి మరియు పునర్వినియోగానికి సరిపోయేలా ధృఢంగా ఉండేలా చూసుకున్నారు, వాటిని ప్లాస్టిక్ బ్యాగ్‌లకు అనువైన ప్రత్యామ్నాయంగా మార్చారు. విద్యార్థుల ప్రయత్నాలను దుకాణదారులు అభినందించారు మరియు ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులుగా పేపర్ కవర్లను ఉపయోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ శైల బమిడిపతి మాట్లాడుతూ.. సుస్థిరత పట్ల, పర్యావరణంపై వారికి ఉన్న ప్రేమకు విద్యార్థుల చొరవ నిదర్శనమని, మంచిని సృష్టించే బాధ్యతను చేపట్టడం హర్షణీయమన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి మరియు అందరికీ మంచి భవిష్యత్తును సృష్టించే దిశగా ఇలాంటి చర్యలు తీసుకోవడానికి ఈ చొరవ ఇతరులకు స్ఫూర్తినిస్తుందని పాఠశాల భావిస్తోంది.

జగన్ ఆరాచక పాలనకు రానున్న ఎన్నికల్లో స్వస్తి పలకాలి

మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర-మాకవరపాలెం : రానున్న ఎన్నికల్లో జగన్ ఆరాచక పాలనకు స్వస్తి పలకాలని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మండలంలోని పిపి.అగ్రహారం గ్రామంలో గురువారం రాత్రి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొంత కాలంగా రెండు వేల రూపాయల నోట్లు కనబడకుండా చేసి ఈ నోట్లను తాడేపల్లి ప్యాలెస్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ఈ నోట్లను బయటకు తీసేందుకు వైసిపి శ్రేణులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా విజన్ ఉన్న చంద్రబాబునాయుడు వద్ద ఇవేవి పని చేయవన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం కైవసం చేసుకుంటుందని చెప్పారు. సామాన్యులు టీ తాగితే ఫోన్‌పే ద్వారా చెల్లింపులు జరుగుతుంటే ప్రతీరోజు కోట్లాది రూపాయలు వ్యాపారం సాగే బ్రాందీ షాపుల్లో ఎందుకు నగదు రహిత వ్యాపారం చేయలేదో గమనించాలన్నారు. రూ. 15విలువ చేసే బ్రాందీ బోటిల్ రూ. 150 జగన్ బ్రాండ్‌లు అమ్ముతున్న విషయం ప్రతీ ఒక్కరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు, మండల టీడీపీ కార్యదర్శి వబ్బలరెడ్డి గోవిందు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, నాయకులు కలిగట్ల బాబురావు, పాసెపు సురేష్, శింగంపల్లి రమణ, చిటికెల బుచ్చిరాంప్రసాద్, కేతిరెడ్డి చిరంజీవి, మాజీ జెడ్పీటీసీ రుత్తల శేషుకుమార్ పాల్గొన్నారు.

మా నిర్ణయంలో ఎటువంటి మార్పులేదు

కలెక్టర్ మల్లిఖార్జున

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారి (నిజరూప దర్శనం) చందనోత్సవం రోజున అంతరాలయ దర్శనాలు నిలిపివేయడం ద్వారా సామాన్య భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం అందించవచ్చునని అభిప్రా యాన్ని వ్యక్తపరుస్తూ దేవస్థానం పాలకమండలి సభ్యులు జిల్లా కలెక్టర్ కు, ఈవో(ఇంచార్జ్) త్రినాథరావుకు లేఖను అందజేశారు. చందనోత్సవ కో ఆర్డినేషన్ మీటింగ్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ సామాన్య భక్తుల దర్శనాలపై చేసిన సూచనలతో పాటూ కలెక్టర్ చేసిన సూచనలను అభినందిస్తున్నట్టు బోర్డు సభ్యులు లేఖలో ప్రస్తావించారు. వ్యవ స్థాపక ధర్మకర్తలు, ప్రముఖులకు అంతరాలయ దర్శనం కల్పించి మంత్రి వర్యులతో సహా ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే వారందరికీ భోగమండపం వరకు మాత్రమే అనుమతించి ఇతరులకు మార్గదర్శకంగా నిలవాలని కోరుకుంటున్నట్లు సభ్యులు లేఖలో కోరారు. మాటలకు చేతలకు తేడాలు తప్పవని అందరికి తెలిసినా, సామాన్య భక్తులకు సులభతరంగా నిజరూపదర్శనం అవ్వాలంటే పారదర్శకతతో విధానాలు అనుసరించే మీరు(ఈఓ) మా తీర్మాణాన్ని ఆమోదిస్తారని ఆశిస్తున్నామంటూ బోర్డు సభ్యులు లేఖలో ప్రస్తావించారు. ట్రస్టుబోర్డు సభ్యుల లేఖ దేవస్థానంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రులను సైతం అంతరాలయంలోకి పంపించకుండా ఉంటే బాగుంటుందని బోర్డు సభ్యులు ఏకంగా తీర్మాణం చేసి కలెక్టర్ కి పంపడం సంచలన నిర్ణయంగానే అంతా అభిప్రాయం పడుతున్నారు. అంతా ఆ ఇద్దరు ఏఈఓ లు ఆడింది ఆట, పాడింది పాట! అనే వాదనలు వినిపి స్తున్నాయి. బోర్డు సభ్యులు ఈస్థాయిలో లేఖాస్త్రాన్ని సంధించడం వెనుక ఎవరికి నచ్చినట్టు వారు కథలు చెబుతున్నారు. అయితె ఇదంగా ఇదే దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఏఈఓ ల జగన్నాటం అంటూ చందనోత్సవ దర్శనాలకు సంబంధించి బోర్డు సభ్యుల హవాకు కళ్లెంపడేలా అధికారుల నిర్ణయాలు తీసుకున్నా రంటూ కొందరు గుసగుసలు వినిపిస్తున్నాయి. చేసిందతా చేసి ఈఓతో పాటు ఇతర జిల్లా అధికారులను తప్పుదోవ పట్టించి వారికి నచ్చిన వారికి మాత్రమే రూ. 1,500/-లు వివిఐపి టిక్కెట్లు సీక్రెట్ గా టిక్కెట్లు కెటా బోర్డు సభ్యులు చేసిన తీర్మాణానికి గౌరవమిచ్చి అంతరాలయ దర్శనాలను వ్యవస్థాపక ధర్మకర్త కుటుంబానికి యతీశ్వరులకు మాత్రమే కల్పిస్తారా..? బోర్డు సభ్యుల మౌనాలు వీడిన తరువాత అంతాకలిసి సర్దుకుపోతారా అన్నది.. నిజ రూపంలోకి వచ్చాక ఆ నర నారాయణుడే తేల్చి చెప్పాలి. చంద నోత్సవంపై శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున ఆద్వర్యంలో ఈఓ, సి.ఎఫ్.ఓ లు సింహగిరిపై ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ముందుగా అనుకున్న విదంగా ఏర్పాట్లన్ని పూర్తి అయ్యాయని, మా నిర్ణయంలో ఎటువంటి మార్పులు లేవని తేల్చి చెప్పారు.

4వ యూనిట్ ట్రస్ట్ బేరింగ్ కూలర్స్ క్లీనింగ్ పనులు

విశాలాంధ్ర-సీలేరు : సీలేరు జలవిద్యుత్ కేంద్రంలో 4వ యూనిట్ ట్రస్టు బేరింగ్ కూలర్స్ క్లీనింగ్ పనులు నిర్వహిస్తున్నామని ఏపి జెన్‌కో ఈఈ(ఓఅండ్ఎం) కె.లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జలవిద్యుత్ కేంద్రంలో నాల్గోవ యూనిట్ నిర్వహణ పనుల్లో(మేంటెనెన్స్)లో భాగంగా టస్ట్ బేరింగ్ కూలర్స్ క్లీనింగ్ పనుల కోసం 4వ యూనిట్ ఎల్సి తీసుకున్నామన్నారు. ఈ పనులు రెండు లేదా మూడు రోజుల్లో పూర్తి కానున్నాయన్నారు. జలవిద్యుత్ కేంద్రంలో ప్రస్తుతం 60 మెగావాట్ల సామర్థ్యం గల మూడు యూనిట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. సీలేరు కాంప్లెక్స్‌లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున లోడ్ డిశ్పాచ్ అధికార్లు(గ్రిడ్ అధికార్లు) ఆదేశాల మేరకు ఒక్క యూనిట్ మాత్రమే పీక్‌లోడ్ అవర్స్‌లో మాత్రమే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు.

మైత్రి మూవీ మేకర్స్ వెనుక ఉన్నవారిపై విచారణ చేపట్టాలి

జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ డిమాండ్



విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : ప్రముఖ చలనచిత్ర సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అక్రమ లావాదేవీల వెనుక రాష్ట్ర మాజీ మంత్రి బాలినేని బినామీ కుండా భాస్కర్ రెడ్డి , ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వరరావు (జీవీ) లపై విచారణకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్సమెంట్, ఆదాయం పన్ను శాఖ కు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. గత మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు లోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖ లోనూ ప్రముఖ చలనచిత్రం నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ వాటి అనుబంధ సంస్థల కార్యాలయాలపై ఆదాయం పన్ను ల శాఖా దాడులు జరుగుతున్నాయని, విశాఖపట్నం పోర్ట్ స్టేడియం వెనుక ఎస్బిఐ కార్యాలయం పక్కన ఉన్న మైత్రీ కార్యాలయంలో దాడులు కొనసాగుతున్నాయని, ఈ చలనచిత్రం నిర్మాణ సంస్థ అక్రమాస్తులు, లావాదేవీల పై ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం వచ్చి దాడులు జరుపుతున్నారు. అక్రమాస్తులు, అక్రమ లావాదేవీలు వెనుక తెలంగాణకు చెందిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తో పాటు ఆయనకు అత్యంత సన్నిహితుడైన ఆంధ్రప్రదేశ్ కి చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి హస్తం ఉన్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే బాలినేని బినామీగా పేరుందిన ఆయన వియ్యంకుడు అయిన విశాఖపట్నం కు చెందిన కుండా భాస్కర్ రెడ్డి ఈ వ్యవహారాలను నడిపినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేత అయిన విశాఖపట్నం కు చెందిన ఆడిటర్ జీ వీ ప్రమేయం కూడా ఇందులో ఉన్నట్టు తెలియ వచ్చింది. ఆదాయం పన్ను శాఖ అధికారులు వీరిద్దరి పైన దృష్టి సారించి వీరి ద్వారా జరిగిన అక్రమ లావాదేవీలు, నగదు పంపకాలపై దృష్టి సారించి విచారణ జరపాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం అన్నారు. కుండా భాస్కర్ రెడ్డి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం చౌడ పల్లి గ్రామంలో 2009లో వేసిన 105 ఎకరాల లేఅవుట్ ఈ అక్రమాలకు కేంద్ర బిందువు. ఇందులో 25 ఎకరాల కు పైగా ప్రభుత్వ, ఫారెస్ట్ భూములు కబ్జాకు గురయ్యాయి. వాటిపై ఇప్పటికే ప్రభుత్వ విచారణ జరుగుతుంది. ఈ భూమి ఆధారంగా జరిగిన ఆర్థిక లావాదేవీల ఆదాయమే దాడులు జరుగుతున్న చలనచిత్ర నిర్మాణ సంస్థ కి పెట్టుబడిగా వెళ్లినట్టు తెలుస్తోంది. ఇందుకోసం భాస్కర్ రెడ్డి స్లీపింగ్ పార్ట్‌నర్ గా వున్న ఆంధ్రా మినరల్స్, సొంత కంపెనీ అయిన రామిరెడ్డి కన్స్ట్రక్షన్స్, రామి రెడ్డి మినరల్స్, ఒంగోలు కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న శ్రీ కర విల్లాస్ సంస్థల ఆర్థిక లావాదేవీ లపై విచారణ జరపాల్సిందిగా కోరుతున్నాం అన్నారు. ఆదాయం పనులు దాడులకు గురైన చలనచిత్ర నిర్మాణ సంస్థ నిర్మించిన చిత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉందన్న కారణంగా ఆ సినిమా ప్రీ లాంచ్ కార్యక్రమానికి ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. అయితే ఈ అక్రమ లావాదేవీల కారణంగా బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ సినిమా కార్యక్రమాన్ని ఒంగోలులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఆ చిత్రం ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసినప్పటికీ అదే ప్రభుత్వంలో భాగస్వామి అయిన బాలినేని దానిని ప్రోత్సహించడం వెనక ఈ అక్రమ ఆర్థిక లావాదేవీల కారణమనే ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తో కలిసి కుండా భాస్కర్ రెడ్డి బినామీల పేరిట తెలంగాణ ప్రభుత్వం 111 జీవో పరిధిలోకి వచ్చే భూములను చిలుకూరు సమీపంలో కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. వీటన్నింటిపై దృష్టి సారించి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఆయన బినామీ అయిన కుండా భాస్కర్ రెడ్డి వారిని కాపాడుకుంటూ వస్తున్న ఆడిటర్ జి వెంకటేశ్వరావులపై విచారణ జరపరసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఆడారి ఆనంద్‌కుమార్

విశాలాంధ్ర - మల్కాపురం : అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు అమల పరచడమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం అని ఏపీ ఎం ఎస్ ఎం ఈ డిసి చైర్మన్ మరియు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం 61 కార్పొరేటర్ కొణతాల సుధా, 62 వ వార్డు కార్పొరేటర్ బాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో గాంధీజీ వీధి సచివాలయం 1086344 పరిధిలో 70వ రోజు-గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నందు పాల్గొన్నారు ఆయన సుమారుగా 200 గడప లను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి తెలియజేస్తూ మరియు వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు ఈ ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన విధంగా మాట తప్పకుండా మడమ తిప్పకుండా పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి ఫలాలను ఎటువంటి వర్గ వైసమ్యాలు లేకుండా అర్హత ప్రామాణికంగా తీసుకొని ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలను ఎటు వంటి అవినీతి లేకుండా అందజేయడమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని రానున్న కాలంలో ఇటువంటి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ప్రతి లబ్ధిదారులు ను పాల్గొన్న ప్రజలను సమన్వయకర్త ఆనంద్ కుమార్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బివిఎస్ కృష్ణ (ఆల్ఫా) స్థానిక నాయకులు దాడి సత్యనారాయణ గారు,కొల్లి నూక రెడ్డి, జి.ఎల్.వి. నరేష్, ఆడారి హరీష్ 90 వార్డు సీనియర్ నాయకులు నమ్మి శ్రీను సోషల్ మీడియా కో కన్వీనర్ స్పందన బాబురావు, సచివాలయ కన్వీనర్లు సోను, చట్టి నూకరాజు, బూషా అప్పల రెడ్డి, స్వప్న, సూర్యనారాయణ, రామకృష్ణ గృహ సారథులు, స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది ,ఆర్పీలు, వాలంటీర్లు, యువత, మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో 22 నుంచి ఆర్‌టిఎస్ ట్రైనింగ్ ప్రోగ్రాం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి ఆర్ టి ఎస్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తున్నట్లుపార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగజదీశ్వరరావు, కార్యదర్శి లాలం కాశినాయుడు ఒక ప్రకటనలో విడుదల చేశారు. అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు పరిధిలో ఆర్‌టిఎస్, ట్రైనింగ్ ప్రోగ్రామ్ జిల్లా ఐ,టి,డిపి అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనకాపల్లి పార్లమెంటు పరిధిలో జరిగే కార్యక్రమం షెడ్యూల్ వివరాలను ఈ సందర్భంగా వారు విడుదల చేశారు. అనకాపల్లి నియోజకవర్గం 22 వ తేదీన చోడవరం 24 వ తేదీన ఎలమంచిలి 25,వ తేదీన మాడుగుల 26వ తేదీన నర్సీపట్నం 27వ తేదీన పాయకరావుపేట 28వ తేదీన పెందుర్తి 29 వ తేదీన ఆర్టిఎస్ తెలుగుదేశం పార్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఆయా నియోజకవర్గాల్లోని మండల పార్టీ, అధ్యక్షులు వార్డు విలేజ్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జెస్, యూనిట్ ఇన్చార్జెలు బూత్ ఇన్చార్జెలు ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో పాల్గొనాలని వారు తెలిపారు..

బిందెలతో మోదకొండమ్మకు జాలభిషేకం

విశాలాంధ్ర - హుకుంపేట : మన్యం ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీ మోదకొండమ్మ జారత సందర్భంగా హుకుంపేట అమ్మవారికి శుక్రవారం 101 బిందేలతో జాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 7,8,9 తేదీల్లో జరిగే జాతరను పురష్కరించుకొని స్థానిక మహిళలు తమ ఇళ్ల వద్ద నుంచి బిందెలతో పాలు, నీళ్లు, పానకం నీళ్లు అధికంగా తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ప్రతి ఏడాది జరిగే ఉత్సవాల్లో ఎటువంటి అపశృతులు జరకుండా మండలం క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ జలాభిషేకాన్ని నిర్వహించటం ప్రతి ఏడాది అనావాహితిగా వస్తుందని ఉత్సవకమిటీ అధ్యక్షుడు అనీల్, సర్పంచు పూర్ణిమలు తెలిపారు. అలాగే మే నెల 3వ తేదిన అమ్మవారికి జాతర రాటా వేస్తున్నామని మండల కేంద్ర ప్రజలు, భక్తులు, నాయకులు ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి కాసులమ్మ, నాగు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

100 మందికి ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర - దేవీపట్నం : శ్రీ రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమహేంద్రవరం వారిచే దేవిపట్నం మండలం పోతవరం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు 100 మందికి వైద్య సేవలు అందించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానంద మహరాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో రోగులకు డాక్టర్ రాయుడు శ్రీనివాస్ వైద్య సేవలు అందించి అవసరమైన 34 మందికి రక్త పరీక్షలు ఒకరికి ఈసిజి చేసినట్లు స్వామీజీ తెలిపారు, ప్రతి నెల మూడవ శుక్రవారం పోతవరం గ్రామంలో వైద్య శిబిరం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని స్వామీజీ కోరారు, ఈ వైద్య శిబిరం లో డాక్టర్ రాయుడు శ్రీనివాస్ రామకృష్ణ మిషన్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

65వ వార్డులో ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్తు'

విశాలాంధ్ర - పెదగంట్యాడ : జీవీఎంసీ 65వ వార్డు, కాకతీయ లోవలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సా హంగా సాగుతోంది. కార్పొ ్ ంటర్ బొడ్డు నరసింహ పాత్రుడు నేతృత్వంలో వార్డు కమిటీ, కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ తిరిగి ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా నరసింహ పాత్రుడు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా జరిగిన అభివృద్ధితో గత టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేస్తూ వివరించారు. ఈ నాలుగు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కులం, మతం, వర్గం, పార్టీ చూడకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అంది స్తుండటం ఒక్క సీఎం వైయస్ జగన్‌కే సాధ్యమైందని చెప్పారు. కార్యక్రమంలో వార్డు కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్దింటి మంగునాయుడు, అడిగర్ల రమణ, అర్జున్, జానా సతీశ్, గీసాల అప్పారావు, సత్తిబాబు, నాగేశ్వరి, ఆర్పీలు, వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి నూకరాజు

విశాలాంధ్ర - కొయ్యూరు : నిబద్ధతతో పని చేసిన వ్యక్తి స్వర్గీయ కామ్రేడ్ పాంగి నూకరాజు సేవలు మరువలేనివని సీపీఐ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు అన్నారు. మండలంలోని బంగారంపేట గ్రామంలో స్వర్గీయ పాంగి నూకరాజు ఆరవ వర్ధంతిని పార్టీ, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నూకరాజు స్మారక స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవుడు మాట్లాడుతూ రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేసిన నూకరాజు పంచాయతీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. మండలంలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన నూకరాజు సేవలు మరువలేనివని ఆయన ఆశయ సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావణాపల్లి ఎంపీటీసీ ఇరువాడ సత్యవాణి, నూకరాజు కుటుంబ సభ్యులతో పాటు సీపీఐ నేతలు మాదల సత్యనారాయణ కనకరాజు నానాజీ రమేష్ దారమల్లేష్ సన్యాసిరావు దేవసుందర్ రాఘవ తదితర పలువురు పాల్గొని నూకరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యుత్ వైర్ తగిలి వ్యక్తి మృతి

విశాలాంధ్ర- కోటవురట్ల : పొలంలోకి వెళ్తున్నా రైతు కాలికి విద్యుత్ వైరు తగలడంతో రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై నారాయణరావు తెలిపిన వివరాలు ప్రకారం కే వెంకటాపురం గ్రామానికి చెందిన రెడ్డి కారయ్య (53) శుక్రవారం పొలంలోకి వెళుతుండగా మార్గమధ్యలో విద్యుత్ వైర్ తెగిపడటంతో వైరు కాలుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కారయ్య కుమారుడు శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు.

ఎటపాక లో డివిజన్ మొబైల్ కోర్టు ప్రారంభం

విశాలాంధ్ర - ఎటపాక : శుక్రవారం యటపాక మండల ఆఫీస్ నందు, రంపచోడవరం (మొబైల్ కోర్ట్,) సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కోర్ట్ నిర్వహించారు కోర్ట్ కు కక్షిదారులు హాజం యార్యు కోర్ట్ మెజిస్ట్రేట్ ఇ.జానరాజు, కోర్ట్ సిబ్బంది రమేష్, న్యాయ వాదులు గోడపర్తి నాగరాజు, పేరాల నాగరాజు, అవులూరి సత్యనారాయణ, పేరాల వెంకటేశ్వరర్లు దనాల రాము, పాయం రవివర్మ, చెన్నారెడ్డి, వడిసిరి శ్రీనివాస్, పల్లంటి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం : ఎంపీడీఓ

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలోని హరిపురం, వెంకటాపురం పంచాయతీల ప్రధాన కూడళ్లలో శుక్రవారం చలి వేంద్రాలను ఏర్పాటు చేశారు. హరిపురం పంచాయతీ ప్రధాన జంక్షన్ ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ దంపతులు ధూళి దేము డమ్మ, అప్పారావులు ఏర్పాటు చేసిన మజ్జిగ చలి వేంద్రంను జెడ్పీటీసీ సభ్యులు నాగరాజు, ఎంపీడీవో కొండలరావులు ప్రారంభించారు. వెంకటా పురం రామాలయం వద్ద ఆ గ్రామ సర్పంచ్ కిల్లాడ తాతబ్బాయి గ్రామ పెద్దలుతో కలిసి ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంను ఎంపీడీవో కొండల రావులు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్డీ రాజు, పాల్గొన్నారు.

కస్తూరిబా బాలిక విద్యాలయాల్లో ప్రవేశ గడువు 30 వరకు పొడిగింపు

విశాలాంధ్ర - ఆనందపురం : రాష్ట్రంలో కస్తూరిబా బాలిక విద్యాలయాల్లో ప్రవేశాల గడువును ఈ నెల 30 వరకు పొడిగిస్తున్నట్లు సమగ్ర శిక్ష సంచాలకులు బి శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల సేకరణ 30వ తేదీ వరకు ఉంటుందని పేద ,అనాథ బడిబయిటి పిల్లలు, మధ్యలో ఆపేసిన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను తీసుకుంటామని తెలిపారు, ఆనందపురం కస్తూరిబా అధికారి చంద్రకళ తెలిపారు. సందేహాలు ఉంటే 94907 82111, 9494383617, 94412 70099, 9441214607 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

సూపర్ కూలింగ్ డేస్‌ను ప్రకటించిన ఫ్లిప్కార్ట్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఫ్లిప్కార్ట్, తమ ప్రతిష్టాత్మక కార్యక్రమం సూపర్ కూలింగ్ డేస్"ను 21 ఏప్రిల్ నుంచి 26 ఏప్రిల్ 2023 వరకూ నిర్వహించబోతున్నట్లు వెల్లడించింది. సూపర్ కూలింగ్ డేస్ అనేది అనుకూలీకరించిన ఆఫరింగ్. దీనిద్వారా వినియోగదారులు విస్తృత శ్రేణిలో సెల్లర్లు బ్రాండ్ల నుంచి ఎంచుకునేందుకు సహాయపడుతుంది. వినియోగదారులు విస్తృత శ్రేణిలో అవకాశాలైనటువంటి ఇంధన సామర్థ్యం కలిగిన ఏసీలు, ఎయిర్ కూలర్లు, బీడీఎల్సీ మోటర్స్ (బ్రస్ డైరెక్ట్ కరెంట్ మోటర్) స్మార్ట్ ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్లు వంటివి గత కొద్ది సంవత్సరాలుగా ప్రజాదరణ పొందుతున్నాయి. తమ విద్యుత్ బిల్లులను తగ్గించుకోవడానికి తగిన మార్గాలనూ వీటి సెలెక్ట్ టెక్ట్ ద్వారా వినియోగదారులు అన్వేషిస్తున్నారు. ఈ సూపర్ కూలింగ్ డేస్లో భాగంగా పలు ఆకర్షణీయమైన డీల్స్ను కూలింగ్ అప్లయెన్స్‌పై సెల్లర్లు అందిస్తున్నారు. వినియోగదారులు అత్యంత ఆకర్షణీయమైన రీతిలో ఎక్స్చేంజ్ బోనస్లు, ఉచిత అన్‌ఇన్స్టాలేషన్స్, బ్యాంక్ ప్రీ పెయిడ్ ఆఫర్లను ఎయిర్ కండీషనర్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కూలర్లు ఫ్యాన్లపై పొందవచ్చు నని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

పిఎసిఎస్ చైర్మన్‌గా సుమర్ల సూరిబాబు

విశాలాంధ్ర - కొయ్యూరు : కొయ్యూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్‌గా సుమర్ల సూరిబాబును నియమించడంతో శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో పిఎసిఎస్ చైర్మన్‌గా పనిచేసిన అప్పన గజ్జియ్య దొర పదవీకాలం ముగియడంతో నూతన చైర్మన్ గా సూరిబాబును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సూరిబాబు పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కీలక వ్యక్తిగా పనిచేస్తూ మావోయిస్టు ప్రాబల్య ప్రాంతం అయిన మండలంలో అతిపెద్దదైన బూదరాళ్ల పంచాయతీ సర్పంచ్ గా వైసీపీ తరఫున గెలుపొందారు. అనంతరం వైసిపి కొయ్యూరు మండల అధ్యక్షుడిగా పనిచేసిన సూరిబాబు సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను పిఎసిఎస్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన చైర్మన్‌గా శుక్రవారం సూరిబాబు బాధ్యతలను స్వీకరించారు. కాగా తనను చైర్మన్గా నియమించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఎంపీ మాధవిలతో పాటు సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంపీ విజయసాయిరెడ్డి లకు సూరిబాబు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ పరిధి రైతులకు మెరుగైన సేవలందించే విధంగా తన వంతు కృషి చేస్తానని సూరిబాబు పేర్కొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర - అనంతగిరి : మండలంలోని పెద్దబిడ్డ పంచాయితీ పరిధి సుద్ద గరువు గ్రామంలో తాగునీటి సమస్యతో 15 కుటుంబాల్ల గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. ఎటువంటి గత్యంతరం లేక గ్రామానికి కొంత దూరంలో ఉన్న కలుషితమైన ఊట గెడ్డ పై ఆధారపడి జీవిస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు ఊట నుండి గ్రామ వరకు పైపులైన్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో గిరిజన సంఘం నాయకులు నాగులు కొండలరావు సుబ్బారావు లతో కలిసి సోమవారంఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని గ్రామస్తులు తెలిపారు.

జాతర మహోత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కొయ్యూరు : ఈనెల 23 నుండి నిర్వహించనున్న ఎర్ర కొండమ్మ తల్లి జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలని అరకు ఎంపీ మాధవి, ఆమె భర్త నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ లు కోరారు. మండలంలోని శరభన్నపాలెం నడింపాలెం గ్రామాల మధ్యన వెలసిన గిరిజనుల ఆరాధ్య దైవం ఎర్రగొండమ్మ తల్లి జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వ హించేందుకు ఆలయ కమిటీ చర్యలు చేపట్టింది. ఈ నెల 23 నుండి 25 వరకు మూడు రోజులు పాటు జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించ నున్నట్లు ఎంపీ మాధవి శివప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ గొడ్డేటి మహేష్‌లు తెలిపారు. అమ్మవారి జాతర మహోత్స వాల సందర్భంగా మూడు రోజులు వివిధ సాంస్కృతిక కార్య క్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అమ్మవారి ఘటాలు ఊరేగింపుతో జాతర మహోత్సవాలను ప్రారంభించి పలు పంచాయతీల భక్తులు సారె ను సమర్పించడం జరుగుతుందని, మూడు రోజులపాటు ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగు తుందని తెలిపారు. కావున అల్లూరి అనకాపల్లి జిల్లాల పరిధి గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు జాతర మహోత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని మాధవి శివప్రసాద్ దంపతులతో పాటు చైర్మన్ మహేష్ కోరారు.

అధునాతన రీతిలో పిఐజె ప్లాటినమ్ లవ్ బ్యాండ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : అధునాతనమైన వినూత్న రీతిలో పీజీఐ యొక్క ప్లాటినమ్ లవ్ బ్యాండ్స్ సీజన్స్ కలెక్షన్ అందుబాటులోకి తెచ్చినట్లు ఆ సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో చెప్పారు. ఈ కలెక్షన్ యొక్క డిజైన్ కథనం వినూత్నమని, మోటిఫ్స్ ప్రాధాన్యతనిస్తాయన్నారు. ఏకత్వంకు ప్రాతినిధ్యంను ద్యూయల్ టోన్ ఫ్లూయిడ్ లైన్స్ అందించ దంతో పాటుగా పరస్పర గౌరవానికి ప్రతీకగా ఇంటర్‌సెక్టింగ్ ప్యాట్రర్న్ నిలుస్తాయన్నారు. ఈ ప్లాటినమ్ లవ్ బ్యాండ్స్‌ను 95 శాతం స్వచ్ఛతతో అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. హతవే నుంచి అరియానీ గ్రాండీ మొదలు బియాన్సీ, జెన్నిఫర్ లోపెజ్, ప్రియాంక చోప్రా వంటి వారు తమ ఎంగేజ్‌మెంట్ రింగ్‌లను ప్లాటినమ్‌లోనే తయారుచేయించుకున్నారన్నారు. ఈ వేసవి వెడ్డింగ్ సీజన్‌లో విభిన్న తరహాలో ప్లాటినమ్ లవ్ బ్యాండ్స్ రూపొందించామని తెలిపారు.

ముగిసిన ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం

ఘటాలు మోసిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపీ మాధవి

విశాలాంధ్ర - చింతపల్లి : మన్యప్రాంత ఆరాధ్య దైవం చింతపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం గురువారం తో ఘనంగా ముగిసింది. అనుపోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. ఉత్సవం ఆఖరి రోజైన గురువారం ముత్యాలమ్మ అమ్మవారి ధర్మకర్తల స్వగృహం నుంచి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి లు స్థానిక ప్రజాప్రతినిధులు, సుర్ల వంశస్థులు అప్పారావు, వీరేంద్ర కుమార్ తదితరులతో కలసి ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కలసి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ముత్యాలమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఓవైపు ప్రత్యేక పూజలు, అర్చనలు, కుంకుమ పూజలను పూజారులు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన ముత్యాలమ్మ అమ్మవారి అనుపోత్సవంలో భాగంగా ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన శక్తి వేషాలు, కేరళ చండీ, కేరళా తీన్మార్, చైనాకోబ్రా, అగోరాలు, గరసల డ్యాన్స్, తదితర విభిన్న వేషధారణలతో సంబరం ప్రారంభమైంది. హనుమాన్ జంక్షన్ నుంచి సాడీ పేట లోని సుర్లవారి ఇంటి వరకు ప్రత్యేక వేషదారణలు ఊరేగింపు వచ్చాయి. ఈ వేషధారణలు భక్తులు, ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం రాత్రి సుర్ల వారి ఇంటి నుంచి ముత్యాలమ్మ అమ్మవారి పాదాలు (గరగలు) కి పూజారి అప్పారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి పాదాలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,, ఎంపీ గొడ్డేటి మాధవి. స్థానిక ఎంపీపీ అనూష దేవి, మేజర్ పంచాయతీ సర్పంచ్ మురియా పుష్పలత, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, స్థానిక భక్తులు శిరస్సుపై మోసుకుంటూ భారీ ఊరేగింపు నడుమ ఆలయం వద్దకు తీసుకొచ్చారు. అమ్మవారి పాదాలు పట్టణ పురవీధుల నుంచి వస్తుంటే స్థానిక భక్తులు ఎదురొచ్చి పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనుపోత్సవంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దురియా హేమంత్, ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు ధారాలక్ష్మి, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పల్లాల సూర్యనారాయణ రెడ్డి ప్రథమ సంతాప సభ

విశాలాంధ్ర/ మారేడుమిల్లి : మండలంలోని జీఎం వలస గ్రామంలో శుక్రవారం కే శాంతి కుమారి పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో పల్లాల సూర్యనారాయణ రెడ్డి ప్రథమ సంతాప సభ ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యనారాయణ రెడ్డి భూమి బుక్తి విముక్తి పోరాటాల్లో గిరిజన ఆదివాసి గ్రామాభివృద్ధికి గిరిజన ప్రాంతాల్లో జరిగిన అనేక అటవీ అధికారులు గిరిజనులపై దాడులను దోపిడీ కుట్రలను అంతం చేయాలని నిత్యం పోరాటాలు చేయడంలో సూర్యనారాయణ రెడ్డి పాత్ర కీలకమైనదని గిరిజన హక్కులను పోరాటాల ద్వారా సాధించినప్పుడే సూర్యనారాయణ రెడ్డి గారికి నిజమైన నివాళులర్పించిన వాళ్లమవుతామని జీఎం వలస గ్రామంలో 1996- 2000 సమయంలో రెండు దఫాలుగా సర్పంచిగా ఎన్నికై గ్రామాభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారని ఆదర్శ కమ్యూనిస్టుగా తన జీవితాన్ని అంకితం చేయడంలో సూర్యనారాయణ రెడ్డి ఒక వ్యక్తి గుర్తు చేసుకున్నారు, ప్రథమ సంతాప సభను విజయవంతం చేయడం కోసం అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. కే.బాలు దొర, ఎం.జోగమ్మ, కే సుగ్గరెడ్డి, ఐ బాల్ రెడ్డి, బి.శ్రీదేవి, పి.ధర్మారెడ్డి, బి.బుచ్చిరెడ్డి, పి.కృష్ణారెడ్డి, కే.సుధాకర్, కే.సోమిరెడ్డి, కే కర్ణమ్మ, కుటుంబ సభ్యులు సత్యవతి ప్రసాద్ పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగాలకు 15 మంది ఎంపిక

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో ఐసిఐసిఐ బ్యాంకులో "రిలేషన్ షిప్ మేనేజర్" పోస్టులకు ఈనెల 20, 21 తేదీలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 300 మంది హాజరు కాగా 15 మందిని సెలెక్ట్ చేసినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ ఏన్ ఇ ఫ్లోరా తెలియజేశారు. ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో ప్రతి నెల జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని యువత ఉపయోగించుకోవాలని కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస్ రావుతెలిపారు. ఆదర్శ్ డిగ్రీ కాలేజీ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్ ఫాతిమున్నిసా బేగం ఆధ్వర్యంలో జాబ్ మేళాకు అపూర్వ ఆదరణ లభించిందని చెప్పారు. యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పించడం లో ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ ఎప్పుడు ముందు వుంటుంది అని కాలేజ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టి.థియోఫిలస్ వివరించారు. జాబ్ మేళాలో ఐసీఐసీఐ ఏఒ రవి బాబు,డాక్టర్ బల్వాన్, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కొమ్మాది : విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో వైశాఖ మాసం శుక్ల పాడ్యమి శుక్రవారం భక్తులతో కిట కిట లాడింది, ఈరోజు ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు జరిపించడం జరిగింది, సాయంత్రం అమ్మవారికి సుగంధ ద్రవ్య పంచామృత జలాభిషేకములు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మ, హరి చరణ్ శర్మ, శాస్త్రోక్తంగా జరిపించడం జరిగింది, మధురవాడ సాయిప్రియా గార్డెన్ వాస్తవ్యులు శ్రీ వెంకట సత్యం, శ్రీమతి వరలక్ష్మి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో ఈరోజు ఆలయంలో పులిహోర ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది, భక్తులకు పులిహోర ప్రసాదం ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేయడం జరిగింది, శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు, ఆలయానికి విచ్చేసి జి.వి.గారిని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వాదం చేసిన అనంతరం ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, ఉపాధ్యక్షులు పి.వి.జి. అప్పారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, సభ్యులు పిళ్లా వెంకట రమణ, పోతిన పైడిరాజు, పిళ్లా రమణ, యస్.ఆర్.బాబు, దుర్గాశి సోంబాబు, మరుపిల్లి ఆనంద్, పిళ్లా మోహన్ శివ కృష్ణ, నాగోతి అప్పలరాజు, పోతిన శివ అప్పారావు, ఆలయ ముఖ్య సభ్యులు పిళ్లా రాము, పిళ్లా వెంకటరమణ, పిళ్లా అప్పన్న, పిళ్లా లక్ష్మణ పాత్రుడు, నాగోతి అప్పారావు, పి.అప్పలరాజు, యస్.రమేష్, జి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ మృతితో లంబసింగిలో విషాదఛాయలు

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని ఆంధ్రా కశ్మీర్‌గా పేరు పొందిన లంబసింగి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈనెల 19న బుధవారం విశాఖ ఆర్కే బీచ్ గల్లంతయిన మండలంలోని లంబసింగి గ్రామానికి చెందిన దేపూరు తిరుమలగిరిబాబు కుమారుడు శ్రీరామ్ (19) మృతదేహం రెండు రోజుల తర్వాత శుక్రవారం ఉదయం లభించడంతో అధికారులు శ్రీరామ్ మృతదేహాన్ని పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు ఆ విషయాన్ని బంధువులకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు తెలియపరచడంతో లంబసింగి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతదేహాన్ని శుక్రవారం సాయంత్రం స్వగ్రామమైన లంబసింగికి తరలించి అంత్యక్రియలు నిర్వహించేందుకు బంధువులు, కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేసినట్లు శ్రీరామ్ కుటుంబ సభ్యులు తెలిపారు.

సమస్యలపై దృష్టి.. వంతల రామన్న

విశాలాంధ్ర - పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం ఐటీడీఏలో శుక్రవారం జరిగిన స్పందన కార్యక్రమంలో కొన్ని గ్రామాల యొక్క సమస్యలపై ఐటీడీఏ పిఓకి రాత పూర్వకంగా వంతలా రామన్న ప్రజల సమస్యలను విన్నవించారు. పెదబయలు మండలం గోమంగి పంచాయతీ కారుగొండ గ్రామం గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా లో మంచినీటి సమస్య పై ప్రచారం జరిగిన ఏ రాజకీయ నాయకుడు, అధికారులు స్పందించలేని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో 2024 ఎమ్మెల్యే అభ్యర్థి వంతల రామన్న గత వారం కరుగుండ గ్రామంలో పర్యటించి వాళ్ల బాధని తెలుసుకొని నేడు స్పందన కార్యక్రమంలో కారుగుండ గ్రామం లో మంచినీటి సమస్య పరిష్కారం కొరకు పిఓకి విన్నవించారు. పిఓ సాను కూలంగా స్పందించరని తెలిపారు. అలాగే అరకు మండలం పనస పుట్టు పంచాయితీ కంద్రాం గ్రామంలో కొన్ని సమస్యలపై పిఓ దృష్టిలో పెట్టడం జరిగిందని అన్నారు. అనంతరం హుకుంపేట మండలం సంతారి పంచాయతీ కుడేలి సన్యాసిరావు మాస్టర్ ఏకైక కుమారుడు కూడేలి మోహనరావు స్వర్గస్థులు అయినారని తెలిసిన వెంటనే బయలుదేరి సంతారి పంచా యతీలో కూడేలి మోహన్ రావు భౌతిక దేహానికి నివాళి అర్పించి ఆ కుటుంబానికి ఓదార్చరు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాంబాబు, వెంకట్, వర్మరాజు, పందు మోహన్ పాల్గొన్నారు.

సచివాలయాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం కోరాడ పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిదులు అంచనా 40 లక్షలు విలువతో నూతన సచివాలయం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒకప్పుడు పంచాయతీ కార్యాలయాలు అంటె చాలా పాత కాలం వాటిగా అసౌకర్యం ఉండేవని దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక నాడు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం వచ్చి ప్రజలు నాయకులు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగకుండా ప్రజలకు వారి చెంతకు పాలనతో సేవలు వారి వద్దకే అందేలా చేయాలన్న ఆయన కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగనన్న తోనే సాధ్యం అనేలా సచివాలయాలు ను కార్పోరేట్ కార్యాలయాలు కు దీటుగా నిర్మాణాలు చేపట్టి దళారీ వ్యవస్థ లేకుండా పాలన అందిస్తున్నారని ఇలాంటి ఆలోచనలు ప్రజలు మేలు శ్రేయస్సు కోరే రాజన్న బిడ్డ జగనన్న కే సాధ్యం అని ఇలాంటి పాలన మనకు కావాలంటే రాబోవు 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ని బలపరిచి గెలిపించి మరింత సంక్షేమ పథకాలు అమలు పాలన అందించడానికి తోడ్పాటు ఇవ్వాలని మాట్లాడారు. అనంతరం అవంతి చేతులు మీదుగా ఉచిత ఉజ్వల గ్యాస్ సిలిండర్లు 125 మంది లబ్ధిదారులకు అందివ్వడం జరిగింది. అనంతరం కొవ్వాడ గ్రామం పంచాయతీలో గడపగడప మన ప్రభుత్వం ప్రోగ్రాంకు వెళ్లడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండలం వైసిపి నాయకులు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జల్లివారి గూడెంలో ప్రచార రక్షణ భేరి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండలంలోని ములకలపల్లి పంచాయతీలోని జల్లవారి గూడెం గ్రామంలో సిపిఎం సిపిఐ ప్రచార రక్షణ బేరి భాగంలో ప్రతి ఇంటికి కరపత్రాలు పంచుతూ వాళ్ల సమస్యలు తెలుసుకుంటూ. ఉపాధి హామీ ప్రదేశాలను సందర్శించారు . ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు. మాట్లాడుతూ జల్లివారిగూడెం. బంగారుగూడెం మధ్యలో ఉన్న వాగు వర్షాకాలం వచ్చిందంటే పది అడుగుల నీటిపారుదలతో రెండు గ్రామాల తోపాటు 20 గ్రామాలు రాకపోకలు నిలిచిపోతాయని జల్లి వారిగూడెం బంగారు గూడెం. ప్రజలు సచివాలయానికి అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లో వెళుటకు వీలు లేక ప్రాణాలు ప్రాణంగా పెట్టి వాగు దాటే సాహసం చేస్తూ ఉంటారు అలాంటి సమయంలో ప్రాణాలు కోల్పోయే వారు ఉన్నారన్నారు. 2018ు 2019 ఆర్థిక సంవత్సరంలో వాగుపై వంతెన బ్రిడ్జి మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్రిడ్జి నిర్మాణం పనులు నిలిపివేశారు ఈ ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేదని జగన్ ప్రభుత్వంకి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఒరిగేదేమీ లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని దుయ్యబట్టారు బ్రిడ్జి మంజూరు అయ్యి నాలుగు సంవత్సరాలు కావస్తున్న అతి గతి లేకుండా పోయిందని. ప్రభుత్వం అధికారులు స్పందించి తక్షణమే వంతెన నిర్మాణం పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.